# 35వ వార్డులో జోనల్ కమిషనర్ పర్యటన



పూర్ణామార్కెట్, అక్టోబర్ 8(ప్రభన్యూస్): జీవీఎంసీ 35వ వార్డులో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ఆకస్మిక పర్యటన చేశారు. వార్డులో గల మురుగు కాలవలు,డ్రైనేజీ సమస్యలు పారిశుద్ధ్య సమస్యలపై స్థానిక నేత, స్థానికులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ,వార్డు జీవీఎంసీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎక్కడ మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని తద్వారా దోమల నివారణ చేసి డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలకుండా సిబ్బంది తగు జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు.ఎప్పటికప్పుడు చెత్త నిల్వ డబ్బాలను , చెత్త సేకరించే ప్రాంతాలను బ్లీచింగ్ చేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలపై రాజీ లేకుండా పూర్తిస్థాయిలో తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచన చేశారు. జోనల్ కమిషనర్ పర్యటనలో 35వ వార్డు ఇన్చార్జ్ జనసేన సీనియర్ నాయకులు కోసూరి శ్రీనివాస్ రావు, జనసేన వార్డు ప్రెసిడెంట్ లంక త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 35వ వార్డు ఇన్చార్జ్ కోసూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిరంతరం 35వ వార్డులో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సేవలు చేస్తూ వారికి ఏ విధంగా కార్యక్రమంలో స్థానిక నేతలుఅయినా విషయంలో అయినా సరే సమస్యలు తలెత్తితే వెంటనే జీవీఎంసీ గవర్నమెంట్ సిబ్బందికి తెలియజేస్తూ సమన్వయం చేస్తూ పూర్తిస్థాయిలో పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సతీష్,గుణ,అశోక్ ఆర్టీవో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎన్‌సీసీ సిబ్బంది ట్రెక్కింగ్

(విశాఖపట్నం -ఆంధ్రప్రభ)

అల్లూరి జిల్లా అరకు పర్యాటక ప్రాంతంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 450 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు సందర్శించి, ట్రెక్కింగ్ నిర్వహించారు. ఎన్‌సీసీ గ్రూపు ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేంద్ర వీరికి ఎనిమిది రోజుల శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ముఖంగా రణిజిల్లేడ జలపాతం వద్ద కష్టతరమైన, ట్రెక్కింగ్‌ను క్యాడెట్లు ఉత్సాహంగా చేపట్టారు. ఈ క్యాంప్‌ను ఎయిర్ కమోడోర్ వీఎం రెడ్డి సందర్శించారు. ఈ





ఎన్‌సీసీ ట్రెకింగ్ బృందానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ పీవో వి.అభిషేక్, డిఎంహెచ్‌వో జమూల్ బాషా ఎంతో సహకరించి నట్టు తెలిపారు. రాబోయే మూడు రోజుల్లో క్యాడెట్లు ప్రకృతి దృశ్యాలు, శక్తివంతమైన లోయలు, నిర్మలమైన పచ్చికభూము లు, బోర్రాగుహలు అన్వేషించడంతో పాటు మరింత సాహసం, ప్రకృతిలో మునిగిపోయే అవకాశాలు కోసం ఎదురుచూస్తు న్నారు. ఈ శిబిరం ఈనెల11వ తేది సాంస్కృతిక ఉత్సవంతో ముగియనుంది. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన క్యాడెట్‌లంతా వారి జానపద, సాంస్కృతిక కథలను ప్రదర్శించనున్నారు.

# జీవీంఎసీ దుకాణ సముదాయాలకు 16న బహిరంగ వేలం

విశాఖపట్నం, అక్టోబర్ 8(ప్రభ న్యూస్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3, 4 జోన్లలో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, కళ్యాణ మండపం, మార్కెట్లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆయా జోన్ల కమిషనర్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.జీవీఎంసీ 3వ జోన్ (ఆశీల్‌మెట్ట) పరిధిలో వివిధ వాణిజ్య సముదాయాలలోని ఖాళీగా ఉన్న దుకాణాలకు అక్టోబర్ 4న వేలం పాట నిర్వహించగా గుత్తేదారులు ఎవరు సదరు వేలం పాటలో పాల్గొనలేనందున అక్టోబర్ 16, ఉదయం 11 గంటలకు తిరిగి బహిరంగ వేలం పాట నిర్వహించ డం జరుగుతుందని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ తెలిపారు.అలాగే 4వ జోన్ (సూర్య భాగ్) కార్యాలయం నందు షాపు రూములు, కళ్యాణమండపం, మార్కెట్లు గుత్తకు ఇచ్చేందుకు అక్టోబర్ 16న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహణ జరుగుతుందని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు తెలిపారు.సదరు వేలంపాటలో పాల్గొన దలచిన వారు పూర్తి వివరాలకు ఆయా జోన్ల కార్యాలయం పని వేళలో 3,4 జోన్ల కార్యాలయం లోని పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయా జోన్ల కమిషనర్లు తెలిపారు.

# నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ నేటి నుంచి విశాఖలో సేవలు



డాబాగార్డెన్స్,సెప్టెంబర్ 8(ప్రభన్యూస్): దేశంలో అతిపెద్ద సంతానసాఫల్య కేంద్రాల్లో ఒకటైన నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ తన 99వ సెంటర్‌ను విశాఖపట్నంలో ప్రారంభించింది. ప్రసూతి, గైనకాలజీ రంగంలో నిష్ణాతురాలు, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎమెరిటస్‌గా, ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్ సభ్యురాలిగా పనిచేసిన డాక్టర్ ఆర్.శశిప్రభ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, సెంటర్‌ను ప్రారంభించారు. గౌరవ అతిథిగా విశాఖపట్నం ప్రసూతి, గైనకాలజికల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ వై.ఎల్.నర్సింగరావు పాల్గొన్నారు. పెళ్లయిన జంటలకు రొటీన్ ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ దివ్య నంబాల సూచించారు. యాంటీ ముల్లేరియన్ హార్మోన్ (ఏఎంహెచ్) పరీక్ష, సెమెన్ విశ్లేషణ లాంటి పరీక్షలను ఎప్పటికప్పుడు చేయిం చుకునే వైద్యపరీక్షల్లో భాగం చేసుకోవాలి. అప్పుడు వాళ్లకు సంతానసాఫల్య అవకాశాలు ఎంతవరకు ఉంటాయో అర్థమవుతుంది. గర్భధారణ ప్రయత్నాలు మొదలుపెట్టిన తర్వాత ఏడాది తర్వాత కూడా సఫలం కాకపోతే (35 ఏళ్లు దాటిన మహిళ లకు ఆరు నెలలు) సంతానసాఫల్య నిపుణుల దగ్గర చికిత్స పొందడం చాలా కీలకమన్నారు.

# రైతుబజార్లలో సబ్సిడీ టమోటా విక్రయాలు



సిరిపురం, అక్టోబరు 8 (ప్రభా న్యూస్): నగరంలోని రైతు బజార్లలో మంగళవారంప్రభుత్వం సబ్సిడీపై కిలో రూ.50 ల చొప్పున విక్రయిస్తున్నట్లు అధికార యంత్రాంగం తెలిపారు. బుధవారం నుంచి రెండు కిలోల చొప్పున విక్రయించేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. టమోటా కావలసినవారు ఆధార్ కార్డు చూపించి పొందాలని మార్కెటింగ్ ఎడియం ఎస్కే యాసిన్ కోరారు.

**CHANGE OF NAME**

I, **KURALLA AMARESWARI HIMANI** (New Name) W/o. Kancharla Chandra Sekhar Kartheek, Previously Called **KANCHARLA HIMANI** (Old Name) R/o. A-309, Sri Santhi Signature Towers, Main Road, Metro Wholsale, Marikavalasa, Visakhapatnam-530048, Andhra Pradesh. Now Changed my Name From **KANCHARLA HIMANI** (Old Name) To **KURALLA AMARESWARI HIMANI** (New Name) Hence Forth I Will Be Called as **KURALLA AMARESWARI HIMANI** (New Name) For all Purposes.

# 27న విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు

### పోస్టర్ ఆవిష్కరించిన వీఏఏవి చీఫ్ పేటర్న్ కమల్ బైడ్



విశాఖపట్నం, అక్టోబర్, 8 (ప్రభన్యూస్): ఈ నెల 27న పోలీస్ బేరక్స్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీల పోస్టర్ ను వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం చీఫ్ పేటర్న్ కమల్ బైడ్ , అధ్యక్షులు మంగ వరప్రసా ద్, కార్యదర్శి ఎల్.వి.సుధాకర్, కోశాధికారి ఎం.రామా రావు, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి హెచ్.శ్రీని వాసరాజు, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్య క్షులు వంశీ చింతలపాటి, ఎస్.వి.ఎల్.ఎన్ వాకర్స్ క్లబ్అధ్యక్షుడు నాగార్జున పోస్టర్ ను ఆవిష్కరిం చారు . మురళీనగర్ లో అసోసియేషన్ కార్యాల యంలో కమల్ బేడ్ ప్రసంగిస్తూకేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా 30 సం.రాల వయసు దాటిన ఔత్సాహిక క్రీడాకారులు ఈ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి విశాఖకీర్తి ప్రతిష్టలు విశ్వ వ్యాప్తంగా చాటాలని కమల్ బైడ్ పిలుపునిచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులు మంగ వరప్రసాద్ ప్రసంగిస్తూ5 కి.మీ.వాకింగ్ , 100 నుండి 5000 మీటర్ల వరకు పరుగు పందెం, ట్రిపుల్ జంప్ , లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, జావెలిన్ త్రో, హేమర్ త్రో తదితర పోటీలను నిర్వహిస్తా మన్నారు. 30-34 వయసు నుండి ఆపైబడి వయస్సు గల స్త్రీ , పురుషులకు వేరు,వేరుగా నిర్వహిస్తారు. విజేతలకు స్వర్ణ,కాంస్య , రజిత పతకాలను, పశంసా పత్రాలను అందించి గౌరవిస్తామన్నారు. ఉదయం 6 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు జరిగే ఈ పోటీలలో పాల్గొనే వారంతా పోలీస్ బేరక్స్ గ్రౌండ్ లో నాటి ఉదయం 6గం.లకే పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోవాలనీ, క్రీడాకారులకు టిఫిన్, భోజనాది సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, వివరములకు 97013 47311, 83091 57522 ఫోన్ నెంబర్స్ ను సంప్రదించ వలసినదిగా కోరారు.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**
**O.S.13/2024**

Between:
**Sri B. Venkata Rao** ...Plaintiff
And
**Sri Uppada Dharma Raju** ..Defendant

**SUMMONS**

To,
**The Defendant:**
**Sri Uppada Dharma Raju,**
S/o. Uppada Krishna Murthy Reddy,
R/at D.No.44-45-39, GF-2, Narendra Nagar, Near Mavalamma Temple, Akkayyapalem, Visakhapatnam

Please take notice that the above original suit is filed of you for recovery of amount on the strength of promissory note. The said matter stands posted to **23-10-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-10-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law. (By Order of the Hon'ble Court)

**KILLI KUMAR**, Advocate
#5-74, Nethaji Street, Gopalapatnam
Visakhapatnam

# సామ్సంగ్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి



అక్కయ్యపాలెం,అక్టోబర్ 9(ప్రభన్యూస్) ః తమిళ నాడు రాష్ట్రం శ్రీపెరుంబుదూర్లో ఉన్న సామ్సంగ్ తయారీ యూనిట్లో పనిచేస్తున్న 1470 మంది కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్క రించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నరసింగరావు డిమాండ్ చేసారు. డైమెండ్ పార్కు వద్ద సామ్సంగ్ షాపు ముందు మంగళవారం ఉదయం సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామ్సంగ్ ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. సి.హెచ్.నరసిం గరావు మాట్లాడుతూ తమిళనాడు శ్రీపెరుంబుదూర్లో ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్లో పనిచేస్తున్న కార్మికులకు యూనియన్ పెట్టుకొనే హక్కు లేదనడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్, సిఐటియు నాయకులు ఎం.సుబ్బా రావు, పి.వెంకటరెడ్డి, కె.ఎం.కుమార్మంగళం, లోకేష్, వెంకటరావు, వి.నరేం ద్రకుమార్, జి.ఎన్.చలపతి, సూరీడు పాల్గొన్నారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **23.10.2024**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఇండోర్ | 101042516252 | జనపాల ఆర్ లక్ష్మి | కేరాఫ్ జనపాల భార్గవ్ | 65 5 409 మల్కాపురం, గొల్లలపాలెం, విశాఖపట్నం (అర్బన్), ఇండియా క్యాష్ ఏటిఎం ఎదుట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530011 | 06/06/2023 | 38209.22 |

**వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్